బాలవిజ్ఞానం:

5. పరమాణువు ఒక ఫాక్టరీ

—శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఎలెక్ట్రాన్ ప్రవాహాలను [illegible] రూపటానికి ఒక [illegible] పడిందల [illegible] అనుకున్నాం [illegible] గొట్టం [illegible]

[illegible] శాస్త్రవేత్త [illegible] పెట్టారు. [illegible] ఎలెక్ట్రాన్ల ప్రవాహం ఏర్పడి [illegible] మాట్లాడుకోరాయిని [illegible] ఎలెక్ట్రాన్ల ప్రవాహం [illegible] ఏర్పడింది [illegible] విద్యుత్ప్రవాహమే [illegible] ఎలెక్ట్రాన్లలో ఉండే ఋణవిద్యుత్తు [illegible] ఎలా [illegible] ఇదుకే సాధ్యపడింది.

[illegible] గొట్టం [illegible] ఈ గొట్టం [illegible] ఎలెక్ట్రాన్ ప్రవాహాన్ని [illegible] అమర్చిన [illegible] ఎలక్ట్రానుంచి [illegible] రెండవ పలక [illegible]. ఈ రెండవ [illegible] ప్రవాహం [illegible] ఉన్నదనీ [illegible] అని [illegible] పూసి అది [illegible] లోకి [illegible] వాంతిని పెడజల్లవాడిపోతే.

ఎన్స్ కిరణాల సంగతి ఈ విధంగా బయటపడింది. ఇవి [illegible] వీటి [illegible] తరంగాల [illegible] అతి సూక్ష్మమైనవి.

పైనచెప్పినట్టు క్రూక్స్ గొట్టాలు [illegible] లాగే కొన్ని ఖనిజాలు కాస్సేపు ఎండలో ఉంచి నీడలోకి తీసుకు వస్తే కొంతసేపు ప్రకాశిస్తాయి. ఈ ప్రకాశం వెంట ఎక్స్ కిరణాల ప్రసారాన్ని కూడా కొన్ని ఖనిజాలు చేస్తున్నాయని గుర్తు చేశారు.

ఇంతకంటె కూడా ముఖ్యమైన విషయం మరొకటి బయటపడింది. అదేమంటే కొన్ని ఖనిజాలు సహజంగానే ఎక్స్ కిరణాలు ప్రసరించాయి! ఈ ఖనిజాలను అన్వేషించడం యురేనియం, థోరియం, రేడియం అనే ఖనిజాలకు ఈ శక్తి ఉన్నట్టు బయటపడింది.

పదార్థాలజాబితాలో రేడియం 88 వది. థోరియం 90 వ [illegible] యురేనియం 92 వది అయితే రేడియం ప్రకృతిలో చాలా కొద్దిగా మాత్రమే లభ్యమవుతుంది.

సూర్యకాంతి ప్రేరణ లేకుండా తమకు తామే అదృశ్య కిరణాలను ప్రసరించే వస్తువులకు "రేడియోయాక్టివ్" పదార్థాలని పేరుపెట్టారు; అంటే ప్రసార శక్తిగల పదార్థాలన్నమాట.

వీటిలో రేడియంనుంచి వెలువడే ప్రసారం అత్యంత శక్తివంతమైనది. దీనిను [illegible] వెలువడే కిరణ రేఖను అయస్కాంతంతో (నూ దంటు రాయితో) వంచటానికి శాస్త్రవేత్తలు ప్రయత్నించేసే సరికి ఒక విచిత్రమైన విషయం బయటపడింది.

ఒక్క కిరణంగా ఉన్నది కాస్తా అయస్కాంత శక్తివల్ల మూడు కిరణాలుగా అయింది. ఒకటి బాగా వంగిపోయింది; ఇది ఎలెక్ట్రాన్ల ప్రవాహం. మరొకటి రేడియేషను చాలా కొద్దిగా వంగింది మూడో కిరణం అయస్కాంత శక్తికి లక్ష్య పెట్టకుండా సూటిగా వెళ్ళింది

ఈ సూటిగా వెళ్లిన కిరణం వెంట ధ. విద్యుత్తుగాని, ఋణ విద్యుత్తుగాని లేదని స్పష్టమయింది. ఇది ఎక్స్ కిరణం కొద్దిగా వంగిన కిరణం ధన విద్యుత్తుతో కూడుకున్నదనీ, అందులో ఎలెక్ట్రాన్ల కొన్న బరువైన కణాన్నాయి నీకూడా స్పష్టమయింది. అది శాంతి తరంగాల వేగంతో పదోవంతు వేగంతోనే ప్రసారమయింది

ఈ కిరణంలో ఉన్న కణాలకు "ఆల్ఫా" కణాలని పేరు పెట్టారు (ఆల్ఫా అంటే గ్రీకు భాషలోని అక్షరమాలలో మొదటి అక్షరం)

ఆల్ఫాకణం బరువును, ఎలెక్ట్రాన్ బరువును అంచనా కట్టి పట్టి అంచనా కట్టారు. చిత్రమేమంటే ఈ కణం యొక్క బరువు హైడ్రోజెన్ పరమాణువు బరువుకు నాలుగింతన్నది!

ఇది హీలియం కేంద్రమని ఈనాటి శాస్త్రవేత్తలకు తెలుసు. ఇంతే బరువైన కణాలు రేడియం పరమాణువుల నుంచి ఎడతెగకుండా వెలువడుతూనే ఉంటాయి. వాటికి అంతానికి లేదు

రేడియం పరిశోధనలవల్ల శాస్త్రవేత్తలు ఒక అపూర్వమైన విషయం తెలుసుకున్నారు. అదివరకు వారు పదార్థం వెంట ఉండే శక్తి రసాయనశక్తి అని మాత్రమే అనుకునేవారు

బొగ్గులూ కట్టెలూ మండినప్పుడు రసాయన సంయోగాలు ఏర్పడి పరమాణువుల మధ్య ఏర్పడే కొత్త సంబంధాలు మూలంగా వేడి విడుదల అవుతుంది. కొన్ని పదార్థాలను రగిలించి నప్పుడు వాటి పరమాణువుల వెంట ఉండే ఎలెక్ట్రాన్లు విడుదల అయి అవి ప్రవాహ రూపంపొంది విద్యుచ్ఛక్తి ఏర్పడుతున్నది.

కాని రేడియం పరమాణువు అనే ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయే శక్తి ఈ రసాయనశక్తులు వెదిరి పోవటం జరుగుతుంది.

శాస్త్రజ్ఞులు ఇంకొక విషయం గమనించారు. అన్ని మూలపదార్థాల పరమాణువులూ ఒకే పంపిణీ మీద – మధ్య కేంద్రమూ, దానిచుట్టూ అపారమైన దూరంలో ఎలెక్ట్రాన్లూ ఉండేలాగ – తయారైనప్పటికీ, వివిధ పదార్థాల పరమాణువుల బరువులో తేడా ఉన్నట్టే వాటి వెంట ఉండే ఎలెక్ట్రాన్ల సంఖ్యలోకూడా తేడా ఉన్నది.

హైడ్రోజన్ మూలపదార్థాల జాబితాలో మొట్టమొదటిది దాని పరమాణు భారం 1 అదంతా దాని కేంద్రంలో నే ఉంటుంది దాని చుట్టూ ఒకే ఒక ఎలెక్ట్రాను తిరుగుతూ ఉంటుంది ఇది తిరిగే వేగం అపారమైనది.

దాని తరువాతి రెండవ మూలపదార్థం హీలియం ఇదికూడా హైడ్రోజన్ లా వాయువే దీని పరమాణువు బరువు 4. అయితే ఇందులో రెండే ఎలెక్ట్రాను లున్నాయి దీని కేంద్రం బరువు 4 అయినా దాంలో ఉండే ధన విద్యుత్తు +2 మాత్రమే.

ఇదేవిధంగా మూడవమూల పదార్థమైన లిథియంపరమాణువులో మూడు ఎలెక్ట్రాను లూ, కార్బను పరమాణువులో 6 ఎలెక్ట్రాను లూ, 47వ పదార్థమైన వెండిలో 47 ఎలెక్ట్రాను లూ, 79 వది అయిన బంగారంలో 79 ఎలెక్ట్రాను లూ 92 వది అయిన యురేనియం పరమాణువులో 92 ఎలెక్ట్రాను లూ ఉంటాయి.

ఒక్కొక్క ఎలెక్ట్రానులో ఒక్కొక్క ఋణవిద్యుత్తు (–1) ఉంటుంది: అందుచేత ఏ పరమాణువులో ఎన్ని ఎలెక్ట్రాను లుంటే అంత ఋణ విద్యుత్తు ఉంటుంది. దానికి సరిపడా ధన విద్యుత్తు పరమాణు కేంద్రం ఉంటుంది.

ఈ ధన విద్యుత్తును వెంట బెట్టుకొని కేంద్రంలో ఉండే కణాలను "ప్రోటాన్" లన్నారు ఏ పదార్థంయొక్క పరమాణువులోగాని ఎన్ని ఎలెక్ట్రాను లుంటాయో దాని కేంద్రంలో అన్ని ప్రోటాన్లు ఉంటాయి. హైడ్రోజెన్ పరమాణువులో ఒక ఎలెక్ట్రాను ఉంటుంది దాని కేంద్రంలో ఒక ప్రోటాన్ ఉంటుంది. హైడ్రోజెన్ పరమాణువు బరువంతా ఈ ప్రోటాన్‌లోనే ఉంటుంది.

ఇలా అనుకోవటాని ఒక పెద్ద అభ్యంతరం కనబడుతున్నది. హీలియం రెండవ మూలపదార్థం. దాని పరమాణువులో రెండు ఎలెక్ట్రాన్లున్నాయి. దాని కేంద్రంలో రెండు ప్రోటాన్లే ఉంటే దాని బరువు హైడ్రోజెన్ పరమాణువు బరువుకు 4 రెట్లు ఎలా అయింది?

ఈ అభ్యంతరం అన్నిమూలపదార్థాలకూ వర్తిస్తుంది. లిథియం పరమాణువు కేంద్రంలో 3 ప్రోటాను లే ఉండాలి, కాని దాని బరువు 7. 6 ఎలెక్ట్రాన్లుగల కార్బన్ పరమాణువు బరువు 12, 47 ఎలెక్ట్రాన్లుగల వెండి పరమాణువు బరువు 108, 79 ఎలెక్ట్రాన్లుగల బంగారం పరమాణువు బరువు 197, 92 ఎలెక్ట్రాన్లుగల యురేనియం పరమాణువు బరువు 238!

ఎలెక్ట్రాన్లూ, ప్రోటాన్లూ గురించి శాస్త్రజ్ఞులు రుజువు చేసిన విషయాలన్నీ తప్పయినా కావాలి, పరమాణువుల కేంద్రాలలో ప్రోటాన్లే కాక ఇంకేదో ఉండి ఉండాలి.

రెండవదే నిజమయింది. పరమాణువుల కేంద్రాలలో ప్రోటాన్లే కాక విద్యుచ్ఛక్తి రహితమైన "న్యూట్రాన్లు" కూడా ఉన్నాయి.

కర్షకుడు

—శ్రీ తోన్యులు ఎ. వి. యస్. ఆర్, మంగళగిరి, గుంటూరుజిల్లా

(అ) సంపూర్ణ విద్య

—శ్రీ యిర్రి భక్తవత్సలరావ్

పూర్వం తక్షశిలలో ఓ బ్రాహ్మణ పండితుడు ఉండేవాడు. ఆయన కనకశాస్త్రాలూ సాకల్యంగా చదివినవాడు సర్వ వేదాంతసారం తెలిసినవాడు.

ఆయన దగ్గర ఒకప్పుడు దిలీపుడు – మాధవవర్మ అని ఇద్దరు శిష్యులు ఉండేవారు. ఇద్దరూ ఒకరికొకరు ఏ విషయంలోనూ తీసిపోకుండా శ్రద్ధగా – ఎంతో గురుభక్తితో విద్యాభ్యాసం చేస్తూ ఆచార్యులవారికి మిక్కిలి ఇష్టులుగా మెలుగుతూండేవారు.

ఇలా వుండగా కొంతకాలానికి వార్ధక్యానికి తమ విద్యాభ్యాసం పూర్తయినట్లుతోచింది. మరి తమ గురువుగారి దగ్గర ఇక నేర్చుకోవలసిందేమీ లేదట్లుగానే వారి బుద్ధికి అనిపించింది.

అనిపించి ఓ రోజు వాళ్ళిద్దరూ గురువుగారిని సమీపించి వినయంతో డించి మాస్తకంతో ఇలా అన్నారు:

"గురువుగారూ! ఈనాటికి ఏళ్లో మీదటయ్యాయి కదా! మరి నేర్చుకోవలసినదేమీ లేనట్లుగానూ బుద్ధికి తోస్తోంది. కనుక దయవుంచి మాకు సెలవిస్తే స్వగ్రామాలకు వెళ్ళిపోతాం!"

అందుకు సమాధానంగా ఆ పండితుడు చిరునవ్వు నవ్వుతూ ఇలా చెప్పాడు. "నాయనలారా! మీరు భావించినట్లు విద్యాభ్యాసం ఇంకా పూర్తికాలేదు. మీకు ఇంకా నేర్చుకోవలసింది సగభాగం మిగిలిపోయి ఉంది. కాబట్టి మరికొంతకాలం ఇక్కడే ఉండి మిగిలిన అర్ధభాగం విద్య కూడా నేర్చుకుని పరిపూర్ణులయి మరి వెళ్ళండి ఎప్పుడూ అర్ధజ్ఞానం ప్రమాదకరమే కదా!"

అందుకు మాధవవర్మ "సరే!" అని అంగీకరించి గురువుగారిట్ల ఎంతో వినయ విధేయతలు గలవాడై శ్రద్ధాసక్తులతో విద్యార్జన చేస్తున్నాడు.

దిలీపుడు మాత్రం తానింకా తక్షశిలలో క్షణం ఉండలేనని – వేగిరం స్వగ్రామం వెళ్ళి పోవలెనని వప్పి గురువుగారిదగ్గర శలవుతీసుకుని తక్షణం తన స్వగ్రామం వెళ్ళి పోయాడు.

మరికొంత కాలానికి మాధవవర్మ కూడా ఆశ్రమంనిండి వెళ్ళిపోయాడు

అయితే ఒక విశేషం!

మాధవవర్మ గురువుగారితో చెప్పనయినా చెప్పకుండా రాత్రి రాత్రే ఆశ్రమం విడిచి వెళ్లిపోయాడు

ఇది జరిగిన కొంతకాలానికి ఆచార్యుల వారొకసారి అడవిలో పాదచారియై ప్రయాణంచేయడం తటస్థించింది.

దిలీపుడూ ఆ దారిలో వెడుతూ ఆచార్యులవారిని ఎదుర్కొనడం సంభవించింది.

గురువుగారిని చూసిన దిలీపుడు సంతోష సంభ్రమాలతో శలవంచి నమస్కరించాడు.

ఆచార్యులవారు కుశలప్రశ్నలు వేశారు. అనంతరం దిలీపుడు "గురువర్యా! నా మనసులో ఒక సందేహం ఉంది. తమ వెలవలయితే వెలిబుచ్చుతాను!" అని అడిగాడు.

అలాగే అడగమంటూ చిరునవ్వు నవ్వారు ఆచార్యులవారు. అప్పుడు దిలీపుడు చేతులు కట్టుకుని ఇలా అన్నాడు "తమ ఆశ్రమం వీడి వెళ్ళిపోయేముందు శలవు తీసుకుని వచ్చేసినేను గురుభక్తిగల వాణ్ణా? తమతో చెప్పకయినా చెప్పకుండా వెళ్ళిపోయి వచ్చేసిన మాధవుడు ఎక్కువ గురుభక్తి గలవాడా?...చెప్పండి గురువుగారూ!"

క్షణం సేపలాగే ఆశ్చర్య చకితులయి చూస్తూండి పోయారు ఆచార్యులవారు

ఆతర్వాత తమనుతాను సంబాళించుకుని ఇలా అన్నారు.

"అయితే అతడు నాదగ్గర శలవు తీసుకోకుండానే వెళ్ళి పోయినట్లు నీకెలా తెలుసింది?"

"ఎలా తెలిస్తేనేంలెండి!... ఇంతకీ చెప్పకుండా చెయ్యకుండా వెళ్ళిన అతడు సరయిన శిష్యుడంటారా? మరి నేనా?" అంటూ దిలీపుడు అదే ప్రశ్న వేశాడు దిలీపుడు.

సమాధానంగా చిరునవ్వు నవ్వుతూ "అవిధంగా అతడు చెప్పకుండా ఎందుకు వెళ్ళాడో నువ్వు చెప్పగలవా?" అంటూ అడిగాడు ఆచార్యులవారు

ఆశ్చర్యంకేసి చూస్తూ ఏమీఅర్థంగాక తలగీరుకున్నాడు దిలీపుడు

సన్నగా నవ్వుతూ "పరిహాసా! అతనెందుకలా చేశాడో తెలుసా?— విను... .." అంటూ ఏదో చెప్పాడు గురువుగారు.

అంతా విన్న దిలీపుడు తలవంచుకుని తనదారిన తను వెళ్ళిపోయాడు.

ఇంకేమి గురువుగారు చెప్పిన దేమిటి? ఎందుకని మాధవవర్మ గురువుగారితో చెప్పకుండా వెళ్ళిపోయాడు? అతడు చేసినపని ఏవిధంగా సక్రమమైంది?

అబ్బాయిలూ! అమ్మాయిలూ! ఊ! చూస్తారే? ఆలోచించి చూడండి! అప్పటికీ తెలియకపోతే కిటకాలం చూడండి!

జి వా ఐ

మాధవవర్మ గురువుగారంతటివాడయిన కారణంగా అతను తన ఆచార్యులవారితో చెప్పకుండానే ఆశ్రమం విడిచి వెళ్ళిపోయాడు. గురువుగారితో (విద్యలో) సమానుడయినప్పుడు అతను వారితో చెప్పవలసిన అవసరం ఏమిటని తలంచి అతడాలవిధంగా చేశాడు. ఇక గురువుగారు దిలీపుడు అడిగిన దానికి ఇచ్చిన జవాబు

'పొలంసుండి'

శ్రీ టి. వి. ప్రసాద్, అగ్రహారం, గుంటూరు.

ప్రాచీన సంబంధాలు

(5 వ పేజీ తరువాయి)

వృద్ధిపొందాయి. ప్రసిద్ధ మధ్యఆసియా కవి ముష్కీ భారతదేశంలో కొంతకాలం నివసించాడు ఆతరువాత మరొకసారి అబ్బాస్ చక్రవర్తిదగ్గర పెట్టిన ఫిబాద్ అబ్దుల్ ఖాన్ దౌత్యవర్గంలో సభ్యుడుగా వెళ్ళాడు. అబ్బాస్ చక్రవర్తి సిత్తా ముష్కర్ ప్రసిద్ధ గీతాలు యీ చారిత్రక విషయాలు వివరిస్తున్నాయి. అబ్దుల్ ఖాన్ వలె అందరి బోఖారా, సమర్కంద్ నగరాలలోనూ అబ్బాస్ అఫ్ఘాన్ నికి పంపి వారు

17 వ శతాబ్దంలో భారతదేశానికీ, మధ్య ఆసియాకూ మధ్య సంబంధాలు మరింత పటిష్ఠం అయినాయి-బోఖారాలో ఒక పెద్ద భారతీయ వలస వుండేది. భారతీయులు నగరంలో విడిగా ఒక ప్రాంతంలో వుండేవారు. యీ ప్రాంతం చుట్టూ ఎత్తైన గోడవు డేది. అమీర్ ఖానయో ఇతడు ఒక లేఖలో కూడా [illegible] చక్రవర్తికీ మధ్య దౌత్యసంబంధాలుండేవనీ, యీ సంబంధాల విషయంలో, ఆ కాలపు భారతదేశపు వైద్యుడుగా, ప్రసిద్ధి కెక్కిన హకీమ్ హాజీ ప్రముఖ పాత్ర వహించాడని మనకు తెలియవస్తున్నది. 17 వ శతాబ్ది ద్వితీయార్ధభాగంలో బెర్నియర్, సుధాన్ వలీఖాన్‌ల పరిపాలనా కాలంలో కూడా మధ్య ఆసియాకూ భారతదేశానికీ దౌత్య సంబంధాలుండేవి.

తజిక్ భారత సంబంధాలకు సాధనాలుగా సూఫీ, ఇస్మయిల్ మతాలు

18-19 శతాబ్దాలలో మధ్య ఆసియాలో గొప్పగా కీయ పరిణామాలు రావడంతో దౌత్యసంబంధాలకు భంగం కలిగింది. అయితే మధ్య ఆసియా ప్రజలు భారతదేశపు మస్లిమ్ సంస్కృతి నుండి ఉత్తేజాన్ని పొందుతూనే వుండేవారు. సూఫీలూ, బెల్ షెయిక్ అహ్మద్ ఫరూక్ తదితర భారతీయులకు, అజిక్ భామమాట్లాడే మధ్య ఆసియా ప్రజలు ఎంతో గౌరవించేవారు భారతదేశపు సూఫీ మతగురువులకు మధ్య ఆసియాలో అనేకమంది అనుచరులుండేవారు; వారు తమ మత నాయకులతో సంబంధాలు పెట్టుకుని వారి ఆధ్యాత్మిక రచనలను చదివడం, ఎత్తి వ్రాయడం, పంచిపెట్టడం చేసేవారు. భారతదేశంలో రచించబడిన అనేక సూఫీ లిఖిత గ్రంథాలు యీనాడు మధ్యఆసియాలో వుండడానికిదే కారణం

ఇస్మయిల్ మతాన్ని 11 వ శతాబ్దంలో నాసిర్-ఐ-ఖుస్రూ పాదచారిగా ప్రచారంచేసేడు ఇతనికాలం నుండీ భారతదేశానికీ తరలివచ్చిన ఆగాఖాన్‌లు 18 వ శతాబ్దం నుండీ యీ మతానికి అధినాయకులుగా వుండేవారు. ఈ మతం, పామీర్ నివాసులైన ఇస్మయిల్ మతస్థులకూ, ఆగాఖాన్‌ల నివాసస్థలమైన బొంబాయికి మధ్య సన్నిహిత సంబంధాలేర్పడడానికి తోడ్పడింది. ఈ సంబంధాలు ఒక ప్రత్యేక తరహాకు చెందిన వైవిధ్యానికి అవి ప్రాచీన ఇస్మయిల్ సాహిత్యగ్రంథాలు గురించి యూరోపియన్ పండితులు తెలుసుకోవడానికు కొంతవరకు తోడ్డడాయి

సోవియట్ తజిక్‌స్తాన్ భూభాగం [illegible] తెలుగు [illegible] యీ తెలుగువారు [illegible] దీని పోలు భావాలు టి [illegible] తున్నారనీ [illegible] భారతదేశంతో వారి సంబంధ [illegible] లకు గూర్చిన గాథలు చెప్పుకుంటూ వుంటారనీ ఇటీవల నిర్ధారణ అయింది.

భారత ప్రజలకూ తజిక్‌స్తాన్ ప్రజలకూ మధ్య గాఢమైన, బహుముఖమైన సంబంధ [illegible] అంగాలవల్లనే తజిక్ ప్రజలు, తజిక్ పండితులు భారతి ప్రజల [illegible] ఘన విశేషాలు ట్ల ప్రగాఢమైన శ్రద్ధాసక్తు [illegible] సోవియట్ ప్రజల ధ్యాన సంస్కృతి [illegible] శాస్త్రజ్ఞులు [illegible] పరిపాలనా [illegible] తరం [illegible] వారికి [illegible] ఖుస్రూల [illegible] విధానం దోహదం చేస్తున్నదనుకు వారితో అనుకుంటున్నారు

చిన్నసీటి పాఠశాలల ప్రాణాళికకు 1958-59 లో ఆంధ్ర ప్రభుత్వం 1 కోటి 21 లక్షలు కేటాయించింది

సినిమా

రాయ్యాల పిక్చర్సువారి 'బ్లైండ్ లీలలు' యీనెల 14 వ తేదీన విడుదలవుతోంది రాజ్యం, రంగారావు, సుమ్మడి ప్రభృతులు ప్రధాన భూమికలు ధరించారు.

* * *

రోహిణీ వారి జానపద చిత్రం 'గడ్డాంగ్' షూటింగ్ ప్రారంభమయింది ఎన్ టి రామారావు, ఆర్. నాగేశ్వరరావు, సావిత్రి, రఘురామిరెడ్డి మొదలగువారు పాల్గొంటున్నారు వై ఆర్ స్వామి దర్శకుడు.

* * *

దేవీవారి తొలిచిత్రం "గుల్లో పెళ్లి" పూర్తయింది అక్టోబరులవు తోంది రమణమూర్తి, బాలయ్య, రమణారెడ్డి, శ్రీనివాసమూర్తి, సూర్యకళ ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు. రచన: ఆనిశెట్టి దర్శకుడు: కె ఎస్ ప్రకాశరావు

* * *

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారి 'ఇల్లరికం' పుచ్చోట్లు కతకనో త్సవం చేసుకోబోతున్నది విజయవాడ మూకాంబికా సినిమాలో యీనెల 9 తేదీన కతకనోత్సవం జరుగుతుంది.

జ్ఞానోదయం

—శ్రీ ఎ. ఎ. ఎస్. రాజు

ఒకవాడు శిష్యుల గురువు నారద శిష్యసమేతంగా పాదయాత్ర చేస్తూ సంధ్యా సమయానికి ఒక పల్లె చేరుకున్నాడు ఆ పల్లెప్రజలంతా ఆ గురువుగారు ఎవరో అంటే యేమిటో వారికి తెలియదు. వారు నారదను ఆహ్వానించి ఆతిథ్యం ఇవ్వలేదు సరికదా, వారిని తలవెట్టడానికి ప్రయత్నించారు. ఆ చేదు నారద క్షణం ఆ గ్రామం విడిచి దూరంగా వుండే తోటలో ఆరాత్రి గడిపాడు. ఉదయాన నారద గురువు తనతో! ఈ పల్లె ప్రజలు ఎల్లప్పుడూ యీ గ్రామంలోనే వుండేటట్లు చేయి" అని ప్రార్థిస్తూ ముందుకు సాగిపోయాడు. ఈ మాటలు నారద ప్రథమ శిష్యుడు మాధవుడు చాలా విస్మయాన్ని కలిగించాయి కాని గురువుగార్ని ఏం ప్రశ్నించలేకపోయాడు.

నారద తన పాదయాత్ర సాగిస్తూ సాయంత్రానికింకొక పల్లెచేరుకున్నాడు. ఆ పల్లెప్రజలు నారదకు ఎదురుగా వెళ్లి ఎంతో భక్తితో ఆహ్వానించారు. అన్ని సౌకర్యాలు చేకూర్చారు. నారద శిష్యబృందం హాయిగా ఆ రాత్రి గడిపింది. ఆ పల్లెప్రజల ఆదరాభిమానాలకు నారద ఎంతో మురిసిపోయాడు మరోదయాన నారద "భగవంతుడా యీ పల్లె ప్రజలను ఎల్లప్పుడూ యీ పల్లెలోవుండేటట్లు చేయవద్దు, వెళ్ళకు పిట్టలా నలుమూలకు చెదరిపోయేటట్లు చేయి" అని ప్రార్థించాడు.

ఈ మాటలు విశేషానికి మాధవ వ్యాకులపడుచుకుపోయాడు. ప్రశాంతంగా వుండే అతని హృదయం నారదరంలో ఒక్కమారుగా ఘోర కలకలేగింది. గురువుగారి వుద్దేశం ఏమిటో తెల్సుకోవాలనే కుతూహలం అతనిలో పెచ్చుపెరిగింది.

"గురువర్యా! మీ వాక్కులు చాలా వింతగా వున్నాయే. మంచివాళ్ళని చెడు, చెడుచేసే వాళ్ళకు మంచి ప్రాప్తించకుని దేవుణ్ణి ప్రార్థించారు కదా! మనకు ఆతిథ్యం యివ్వలేదు సరికదా హానితలపెట్టడానికే ప్రయత్నించిన ఆ పల్లెప్రజలు ఎల్లప్పుడు ఆపల్లెలోవుండేటట్లు చేయమని, మరియు మనం వెళ్ళగానే ఆదరించి అన్ని సౌకర్యాలు చేకూర్చిన యీప్రజలను నలుదిక్కుల చెదిరిపోయేటట్లు చేయమని భగవంతుని ప్రార్థించడానికి కారణం" అని మాధవ గురువుని ప్రశ్నించాడు.

నారద మందహాసం చేస్తూ "శిష్యా! పరోపకారం అంటే యేమిటో తెలియని వాళ్ళు, అసూయపరులు ఎల్లప్పుడు ఒక దగ్గరే వుండటం చాలమంచిది అట్లా వాళ్ళున్నట్లయితే ఆప్రదేశాలు పాడైపోతాయి కాని వారి కళేబరాలు మాలాలు [illegible] రగిలితే దేశాన్నంతటను కూడా పాడుచేస్తారు రాత్రి మనకు ఏ పల్లె ప్రజలైతే ఆహ్వానించి ఆదరించారో వారిల్లెడు ఎల్లప్పుడు ఒక్కదగ్గరుండడం మంచిది కాదు. నారద చెట్టుకొక పిట్టలా దేశం నలుమూలలా చెదిరిపోయేటట్లయితే వారు తమ వుదారబుద్ధి అనేటటువంటి కాంతిని దేశం నలుమూలకు ప్రసరింపచేసి అజ్ఞానమనే అంధకారంలో కొట్టుమిట్టాడే కోట్లాది ప్రజలకు మార్గదర్శకులవుతారు. ప్రజలు పరోపకార బుద్ధి అలవరచుకొంటారు దేశం బాగుపడాలంటే ఇటువంటి గ్రామప్రజలు ఎల్లప్పుడూ అవసరం" అని నారద అనికాడు. ఆ మాటలు విన్నతోడనే మాధవకి జ్ఞానోదయం కలిగింది. హృదయంలో వుండే కల్మషం పూర్తిగా తొలగిపోయింది. ఆప్రయాణాన్నంగా అతని కండ్లవెంట ఆనందబాష్పాలు 'టప''టప'రాలాయి.